703098801

చిత్రంబులు త్రైలోక్యప
విత్రంబులు భవలతాల విత్రంబులు స
న్మిత్రంబులు ముని జన వన
చైత్రంబులు విష్ణుదేవు చారిత్రంబుల్.

ప్రేమ స్వరూపులారా!

పవిత్రమైన ప్రకృతి యొక్క చిత్రములు విచిత్రమైనవి. పవిత్రమైన ఈ ప్రకృతి మురిపించునది. తెల్పునది. అనుగ్రహించునది గ్రహించునది. ఇట్టి ప్రకృతి యొక్క తత్వాన్ని మానవుడు అర్థము చేసుకోటం చాలా కష్టము. ప్రకృతి యొక్క అనుగ్రహము పొందే నిమిత్తమై మానవుడు ఈ జగత్తునందు ఆవిర్భవిస్తున్నాడు. కానీ యే నిమిత్తమై తాను జన్మించాడో సత్యాన్ని గుర్తించక విస్మరించి కేవలము నేనే ఈ ప్రకృతికి నాథుడను అనే అహంకార మదం చేత విజృంభించి వెళ్లినవాడై తన యొక్క దివ్యత్వాన్ని తాను విస్మరిస్తున్నాడు. గ్రహించునది, అనుగ్రహించునది, నిగ్రహించునది, పరిగ్రహించునది అంతయూ ఈ ప్రకృతి అనే సత్యాన్ని మానవుడు గుర్తించుకోలేక పోతున్నాడు.

జీవిత సామ్రాజ్యము పైన ప్రకృతి యొక్క ఆధిపత్యము యెంతైనా ఉన్నది. కానీ మానవుని యొక్క దివ్యత్వము ఈ మానవత్వమందే నిగ్రహించుకొని పవిత్రమైన తత్వాన్ని మరచిపోతున్నాడు. సమస్త పదార్థములు కూడను భగవంతునికి సమత్వమే. ప్రపంచము నందుగల సమస్త వస్తువులు కూడను భగవత్ స్వరూపమే. ప్రకృతి-పరమాత్మలు వేరుగా భావించరాదు. ఈ రెండు కూడను బింబప్రతిబింబములే. అన్యోన్య ఆశ్రయములే. అవినాభావ సంబంధములే. కాని ప్రకృతి యొక్క తత్వాన్ని దృశ్యకల్పితమైన రూపముతో ధరించి మానవుడిది కేవలం భౌతికమైనదని కేవలం వస్త్ర వాహనాదులతో కూడినట్లుగా మనం భావిస్తున్నాము. మానవులకు ప్రధానమైన గురువు ప్రకృతియే. Nature is the best teacher. ఇలాంటి సత్యాన్ని మానవుడీనాడు గ్రహించుకోటం లేదు. ప్రతి పదార్థము, ప్రతి క్షణము, ప్రతి విషయము ప్రతి వ్యక్తి కూడను యనేక విధములైన ఆదేశములందిస్తున్నవి. ఇట్టి పరమసత్యాన్ని గుర్తించి వర్తించినదే భారతదేశము. ఇదియే పవిత్రమైన భారతదేశము యొక్క సంస్కృతి ప్రధానమైన లక్షణము. రాయి మొదలు రత్నము వరకు, పచ్చిక మొదలు పరంజ్యోతి వరకు పాము మొదలు మహానీయుని వరకు, చీమ మొదలు ఏనుగు వరకు సర్వము భగవంతుని స్వరూపముగా విశ్వసించినది భారతదేశము. ప్రతి పదార్థము పూజనీయమైనదిగా విశ్వసించినది భారతదేశము. కనుకనే కఠినమైన శిలలను కూడను ప్రతిష్ఠింప చేసి షోడశోపచారములచే పూజించుచున్నది భారతదేశము. తులసి, అశ్వత్థాది వృక్షములను కూడను

703098802

ఆరాధిస్తున్నది భారతదేశము. గోవు, అశ్వము, గజము యిత్యాది మృగములను కూడను ఆరాధిస్తున్నది భారతదేశము. చీమలకు కూడను చక్కెర వేసి పిండి వేసి వానిని పోషించటానికి ప్రయత్నిస్తున్నది భారత దేశము. కాకులకు, గ్రద్దలకు, కుక్కలకు, కోతులకు కూడను భగవదారాధనగా అందింపచేసి వాటిని కూడా గౌరవిస్తున్నది భారతదేశము

కానీ యీ పవిత్రమైన రహస్యమును గుర్తించుకోలేని మూర్ఖులు భారతీయులు. మూఢ విశ్వాసులని భావిస్తున్నారు. కాదు కాదు. భగవంతుని యొక్క ప్రేమను మానవునికే పరిమితము కాకుండా సర్వప్రాణులకు కూడను భగవత్ప్రేమను పంచిపెట్టాలనే విశాలమైన భావముతో యిలాంటి తత్వంలో యీ విధమైన ఆదర్శము నందిస్తోంది భారతదేశము. ఇలాంటి భారతీయుల యొక్క సామాజిక న్యాయాన్ని కూడను యే దేశమునందు మనము గుర్తించటానికి వీలు కాదు. ఈ తత్వజ్ఞానము యొక్క రహస్యాన్ని యే దేశము కూడను గ్రహించుకోలేదు. కనుకే యిట్టి పవిత్రమైన ఆధ్యాత్మిక తత్వమును విశాలమైన దివ్య భావముతో కూడినది యీ భారతదేశము. కనుకనే ఉపనిషత్తులు కూడను అద్వేష్టా సర్వభూతానామ్ ఎవరిని ద్వేషించ కూడదు ఎవరిని విరోధము చేసినప్పటికిని భగవంతుని విరోధించిన వాడవౌతావు. ఎవరిని ద్వేషించినా భగవంతుని ద్వేషించినట్లవుతుంది. ఎవరికి నమస్కారము చేసినప్పటికి వారియందుండిన అంతరాత్మ స్వరూపుడైన పరమాత్మకే అందుతుంది. ఇట్టి పవిత్రమైన భారతీయ సంస్కృతిని గుర్తించుకోలేని మూఢుడు దీనిని అవిశ్వాసముగాను, మూర్ఖత్వము గాను అనుభవిస్తూ వస్తున్నాడు. భారతీయుల యొక్క పవిత్రము, నిస్వార్థము, దివ్యత్వము యితరులు యెవ్వరూ కూడను గ్రహించుకోలేరు. దివ్యమైన, పవిత్రమైన భారతీయ సంస్కృతిని భారతీయులే గ్రహించుకోలేక పోతున్నారు.

నామరూపములు వేరుగా వుండినప్పటికిని అందున్న ఆత్మతత్వము ఏకత్వమనే సత్యాన్ని కూడను ప్రచారము చేస్తూ వచ్చింది భారతదేశము. ఈ ప్రకృతి అంతయు పరమాత్ముని ప్రతిబింబమే. దీని యొక్క శాసనము వుల్లంఘించుటకు యెవరికి సాధ్యము కాదు ఈ ప్రకృతి యొక్క రహస్యాన్ని యెవరు మీరటానికి వీలు లేదు. ఇట్టి సత్య స్వరూపమైన, యిట్టి నిర్మల స్వరూపమైన, యిట్టి నిత్యస్వరూపమైన దివ్యత్వాన్ని మానవుడు గుర్తించటానికి ప్రయత్నించటం లేదు. తన తత్వాన్ని తాను గుర్తించుకొనే నిమిత్తమై వచ్చిన మానవుడు ప్రపంచము యొక్క రహస్యాన్ని యే మాత్రము విచారించక కేవలము వస్తువాహనాలపైనే, విషయ సంబంధములపైననే తాను విహరిస్తున్నాడు. ఈ పాంచభౌతికమైన దేహము అనిత్యము, అసత్యమనే సత్యము గుర్తించుకోలేక పోతున్నాడు. మానవుని పొట్ట మలమూత్రములతో చేరిన ఒక డబ్బా వంటిది. ఇలాంటి అనిత్యము అశాశ్వతమైన దేహాన్ని ఆధారముగా చేసుకొని నిత్య సత్యమైన ఆత్మతత్వాన్ని మనము గుర్తించాలి. దేహమనేది కేవలము ఒక యినుపపెట్టె వంటిది. ఈ యినుప పెట్టెలో పెట్టిన ఆభరణములు మహా విలువైనవి. అందులో వుంచిన విలువైన ఆభరణములు మనము గుర్తించుకొనలేక యినుపపెట్టెనే ప్రధానమని మనము ఆశిస్తున్నాము. ఈ సద్గుణములు, సదాచా

[illegible]ములు, సత్ప్రవర్తనలు, సచ్చింతన అనే విలువైన ఆభరణములు ఈ మలమూత్ర దుర్గంధ మాంస [illegible]ముతో కూడిన ఈ దేహమునందు బద్రపరుప బడినవి. అందువల్లనే తిరుత్తొండాళ్వారు [చె]ప్పారు

మలినపు కొంప రోగముల మొగ్గెడు సేవక గంప జాతసం
చలనము పొందు దుంప. భవసాగర మీదగ రాని కంప అం
బులపాది తెమ్మ్ని చూడ మన మెచ్చు దలంపగ దేహ మింకని
శ్చలమని నమ్మ బోకు మనసా హరి పాదము ఆశ్రయింపవే.

[ఇక్క]డ జీవభ్రాంతిని గుర్తింప బోయలేదు. మనసును మాత్రమే ప్రచురింప చేశారు. మనిషి అన[గా] మనసే. కాని మనిషి అని ఆకారాన్ని మాత్రమే ఆధారముగా చేసుకుంటున్నాము. ఇది చాలా [పొర]పాటు. మనసు కలిగినవాడగుటచేతనే ఇతనికి మనిషి అని పేరువచ్చింది. ఈనాడు ప్రపం[చ]ము వుండవలసిన రీతిగా వుండటంలేదంటే దీనికి మూలకారణమేమిటి? మనిషి అంటే [మ]నసు. మనసు అంటే సంకల్పముల యొక్క కూడిక. సంకల్పములనగా మన నిత్యజీవిత[ము]లో మనము ఆచరించే ఆచారములే. నడతలు మంచిగా వుండినప్పుడే మనసు మంచి[గా] వుంటుంది. మనసు మంచిగా వుండినప్పుడే మనిషి మంచివాడౌతాడు. కనుక ఈనాడు [లో]కము మంచిగా లేదనుకుంటే నడతలు మంచిగా లేవని అర్థము. మన నడతలన్నీ కూడను [కే]వలము ఒక దివ్యమైన, భవ్యమైన, నవ్యమైన నడతలుగా వుండాలి.

భగవంతుడనగా ప్రత్యేకము కాదు. మనుష్యాకారమే భగవంతుడు. [దై]వం మానుషరూపేణ. దైవమునకు ప్రత్యేకమైన రూపము లేదు. ఇలాంటి మనుష్యరూపమును [తో]చ్చిన దివ్యత్వాన్ని మానవత్వముగా భావించి కేవలము లోకసంబంధమైన విషయములలో[నే] అంకితము గావించటము ఇది మన యొక్క జీవితానికి విరుద్ధమైన మార్గము. ఇలాం[టి] పవిత్రమైన దివ్య చరిత్రము లోకానికి చాటే నిమిత్తమై అవతారములు అప్పుడప్పుడు అవ[తరి]స్తూ వుంటాయి. నేను యనేక పర్యాయములు చెప్పాను. భగవంతుడు అవతరించట[ము] నీ సంసారము, నీ బాధలను, నీ కష్టములను, నీ దుఃఖములను, నీ విచారములను రూపుమా[పి] నీకు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని, సుఖాన్ని, సంతోషాన్ని ఇచ్చే నిమిత్తము కాదు. అవతరించేది. [ఈ క]ష్టములు ఈ దుఃఖములు, ఈ విచారములు, ఈ బాధలు అన్ని కూడను సహజసిద్ధ[ము]గా కర్మఫలితముగా మనలను వెన్నాడుతూనే వుంటాయి. కనుకనే కర్మను బంధించి మనుష్య[illegible] ఈ కర్మను బంధము చేతనే వచ్చినది. ఈ మనుష్యలోకము కనుక ఇవి తప్పించటానికి [వీ]లుకాదు. నీ [illegible]కు తగినట్లుగా [illegible] వుంటుంటాది. నీ కర్మలకు తగినట్లుగా దాని [ఫ]లితము వుంటుంటాది. ఒక నిలువుటద్దము ముందు నీవు నిల్చుకొని ఆ ప్రతిబింబానికి [న]మస్కారము చేస్తే ఆ నిలువుటద్దములో వుండిన ప్రతిబింబము అనమస్కారము తిరిగి నీకే [illegible]స్తుంది. ఆ నిలువుటద్దములో వుండిన ప్రతిబింబాన్ని నీవు యేమైనా దండించి లేక యే[మై]నా క్రూరముగా మాట్లాడినప్పుడు అది కూడను నిన్ను అదే విధముగా దండించి క్రూరముగా

703098804

...లో మాట్లాడుతుంది. మన కర్మలను బట్టి మన ప్రతిఫలములు వస్తుంటాయని మనము గుర్తించాలి. భారతీయుల యొక్క ప్రధానమైన విశ్వాసములు మూడు. కర్మఫలము అనేది ఒకటి. మనము చేసిన దానిని తప్పించుకొనుటకు వీలు కాదు. దానిని అనుభవించాలి అనేది కర్మసిద్ధాంతము.

రెండవది అవతార తత్త్వము. అవతారమనగా దైవమును విశ్వసించటము. మానవత్వము కేవలము దైవమునుండి ఆవిర్భవించినదనేది ఒక సత్యము. మానవుడు కేవలము యీ ఆకారముతో కూడినవాడు కాదు. మనుష్య జన్మము కేవలము దుర్లభమైనది. జంతూనాం నరజన్మ దుర్లభం. దీనివల్ల దుర్లభం. పశుపక్షి మృగాదులవలె మనము తిరిగి, తిని, ఆనందించి సుఖనిద్రాదులతో భోగభాగ్యములనుభవించినంత మాత్రమున మనము కూడను పశుపక్ష్యాదులవలె వుండవచ్చును కదా. ఇంక మానవుడు యిందులో దుర్లభమనే విషయములో వుండిన అంతరార్థమేమిటి? నిత్యానిత్య విషయ పరిశీలనాశక్తి మానవునికి మాత్రమే వుంటున్నది. భూతభవిష్యద్వర్తమానములు కూడను గుర్తింపచేసే దివ్యశక్తి ఒక్క మానవునికి మాత్రమే వుంటున్నది. కనుక మానవత్వము ఒక దుర్లభముగా భావిస్తూ వచ్చారు. అయితే మానవుడు భవిష్యత్తును యోచించవచ్చును. మానవుడు గడచిపోయిన దానిని చింతించవచ్చు. జరిగే దానిని అనుభవించవచ్చు. అయితే యివి కూడను మానవునికి విరుద్ధమైన మార్గమే. గడచినదానిని చింతించకూడదు. కారణమేమనగా గడచిపోయినది యిప్పుడు మనము అనుభవిస్తూనే వున్నాము. ఎంత చింతించినప్పటికీ గడచినది ఒక్క క్షణమైనా ముందుకు రాదు. భవిష్యత్తును విచారించనవసరము లేదు. కారణము రేపటి వరకు నేను వుంటాననే సూరిటీనే లేదు. భవిష్యత్తు యెందుకు విచారించాలి. రేపు అనుకుంటే యీనాడే మనము పోవచ్చును. అయితే వర్తమానాన్ని గుర్తులో వుంచుకోమని చెప్పింది. అనగా యిది వర్తమానము Present అన్నాము. కాని భగవత్ దృష్టిలో యిది సామాన్యమైన Present కాదు. ఇది omni Present. ఎందువలన దీనిని omni Present అన్నామంటే గడచిపోయినదాని result యీ present లో వుంది. ఈ Present లో మనము చేస్తున్న యొక్క ఫలితము రాబోయేది కూడను యీ Present లోనే వుంటున్నది. మనము తిన్నది త్రేపు వస్తున్నది యిప్పుడు. ఇప్పుడు తినబోయేది రేపటి దినము త్రేపు వస్తుంది. పోయిన త్రేపుకు, వస్తున్న త్రేపుకు Present ప్రధానము. గడచిపోయినది రాబోయేది Present లోనే వుంటున్నది. అయితే అంత గాఢమైన, అంత దీర్ఘమైన ఆలోచన లేకపోవటం చేత మానవుడు Past, Present, Future అనగా గడచిన దానిని, రాబోయే దానిని, వర్తమానాన్ని చింతిస్తూ వుంటాడు. ఈ భూత భవిష్యత్ వర్తమానములనేవి దైవత్వములో వుండవు. దైవత్వానికి పూర్తి విరుద్ధమైనది.

ఒక చిన్న ఉదాహరణము. స్వామి రాబోయేది తెలుసు కదా. భవిష్యత్తు యే విధముగా వుంటుంది కదా స్వామి యీ bathroom లో పడిపోయేది తెలీదా

703098805

కొంత మందికి ఆలోచన కలుగుతూ వుంటుంది. అయితే నాకు future తెలుసును. కాని ఇతరుల future ను నేను యోచిస్తాను గాని దీని future నేను యెప్పుడు యోచించను. వర్తమాన సత్యాన్ని మీరు చక్కగా గుర్తించాలి. కర్తవ్యం యోగము వృత్తే. అప్పటి కర్తవ్యాన్ని అప్పటికి నేను చింతిస్తాను. ఇవన్నీ వస్తుంటాయి పోతుంటాయి. ప్రతి ఒక్కటి యీ జగత్తు లోపల passing clouds. రావటం పోవటం. రావటం పోవటము – ఈ మధ్యలోపల యెన్నోరకములైన అనుభూతులు మానవునకు కొంత వరకు చేకూర్చుతుంటాయి. ఈ అనుభూతిని మాత్రము మనము గుర్తించటానికి ప్రయత్నించాలి. భగవంతుడు యే అవతారమునందు గానీ రామ కృష్ణ మత్స్య కూర్మ వరాహ యిలాంటి అవతారములన్నీ కేవలము తాత్కాలికమైన కార్యములను మాత్రమే మీరు గుర్తిస్తూ వచ్చారు గానీ ప్రతి అవతారము కూడను వచ్చేది ఒక్కటే లక్ష్యము – మానవునికి ప్రేమ తత్వాన్ని నేర్పించే కోసమని వస్తున్నాయి. ఓ మానవుడా నీకు ప్రేమ లేకపోవటం చేతనే, నీ స్వార్థము పెరగటము చేతనే యీ విధమైన బంధనకు యీ జగత్తులో నీవు చిక్కుబడి వుంటున్నావు. త్యాగము ప్రేమ యీ రెండు నీవు కలిగినప్పుడే నీవు దివ్యత్వమైన మానవత్వముగా రూపొందుతావు. త్యాగము లేని మానవుడు కేవలము రోగమునందే నశిస్తాడు. ప్రేమ లేని మానవుడు జీవించిన శవముగా రూపొందుతాడు. కనుకనే మానవుని యొక్క దివ్యత్వమైనది ఒక్క ప్రేమ, త్యాగము. ప్రేమకు ప్రేమనే సరైన ఫలము. ప్రేమకు ప్రేమనే సాక్షి. ప్రేమకు భయము లేదు. కారణమేమనగా ప్రేమ పరిపూర్ణమైనదిగా వుంటుంది. ప్రేమలో స్వార్థము లేదు. ప్రేమ ప్రేమ నిమిత్తమై వుండటం చేతనే ఫలము పూర్ణముగా వుంటుంది. కనుక ప్రేమను నేర్పు నిమిత్తమై అవతారములు యీ జగత్తునందు అవతరిస్తూ వుంటాయి

ఏకత్వములో వుండిన అనేకత్వమును జగత్తును చూస్తుండాది. కాని భగవంతుడు అనేకత్వములో వుండిన యేకత్వాన్ని విలక్షింప చేస్తాడు. కనుకనే unity ఈ divinity. ఈ యొక్క నిజమైన తత్వాన్ని భగవంతుని ద్వారానే నేర్చుకొనుటకు సాధ్యమవుతుంది. కృష్ణావతారము కేవలము లీలా మానుష విగ్రహమని ఆదర్శమూర్తి యని పవిత్ర చక్రవర్తి యని ఆత్మ స్వరూపమని భావిస్తూ వచ్చారు. భక్తుల యొక్క పవిత్రమైన నిశ్చలమైన, నిర్మలమైన నిస్వార్థమైన తత్వాన్ని జగత్తునకు ప్రకటింప చేయటానికి భగవంతుడు అవతరిస్తూ వుంటాడు. మధ్యమధ్య కొన్ని రకములైన కర్మల నాచరిస్తూ దుర్మార్గులను హింసిస్తూ, సన్మార్గులను పోషిస్తూ అధర్మాన్ని నశింప చేస్తూ వస్తున్నాడని మనము భావిస్తున్నాము. అది నా దృష్టిలో భక్తుల యొక్క నిర్మలమైన, పవిత్రమైన, నిశ్చలమైన, నిస్వార్థమైన తత్వాన్ని జగత్తుకు ప్రకటింప చేయుటానికి భగవంతుడు అవతరిస్తాడు. మధ్యమధ్య కొన్ని రకములైన కర్మల నాచరిస్తూ దుర్మార్గులను హింసిస్తూ, ధర్మాన్ని పోషిస్తూ, అధర్మాన్ని నశింప చేస్తూ వస్తున్నాడని మనము భావిస్తున్నాము. ఇవి మీ దృష్టిలో ధర్మ వృద్ధరక్షణము, అధర్మ నాశనమని అనుకుంటున్నారు కాని ధర్మరక్షణ, అధర్మనాశనము భగవంతునిలో లేవు. భగవంతుని దృష్టిలో చెడ్డ అనేది లేదు. సర్వమూ తన సంకల్పము నుండి ఆవిర్భవించినదే కనుక తన సంకల్పము మాత్ర

703098806

వైనదే కదా! ప్రతి పదార్థాన్ని ప్రతి వ్యక్తిని మనము ప్రేమించినప్పుడే భగవంతుని ప్రేమించిన వారమౌతాము. ఎవరిని ద్వేషించినా మనము పరమాత్మను ద్వేషించిన వారమవుతాము.

భగవంతుని యొక్క తత్వము భక్తుల యొక్క భావముపైన ఆధారపడి వుంటుంది. భగవంతుని భగవంతుడా! నా బాధలు నీకు కన్పించటంలేదా నా గోడు నీకు విన్పించటంలేదా నా తత్వమును నీవు కంటిలో చూడటంలేదా అని ఎవరు ప్రార్థిస్తూ వుంటారో వారి దగ్గర కేవలం బల్లులవలె కన్నులు మాత్రమే వుంటుంటాయట శ్రోత్రములు మాత్రమే వుంటుంటాయట. స్వరూపము వుండదట. కాని యీనాటి సాధకుని యొక్క పద్ధతి యేరీతిగా వుందంటే ధ్యానాది సమయములందు యోగరీతులుగా వుంటుంటారు. రోగులవలె ప్రకటిస్తారు. కాని ఆ ధ్యాన సమయము సమాప్తి అయినదా తిరిగి నిత్యజీవితములో నిరంతరము వాడు భోగములలోనే మునిగి వుంటాడు. ఇది కాదు కృష్ణుడు చెప్పినది. సతతము యోగినకి అన్నాడు. మనము తెల్లవారి యోగి, మధ్యాహ్నము భోగి రాత్రిరోగి యీవిధముగా మారుతుంటే యింక సతతం యోగినకి అని మనం యేరీతిగా భావించటానికి వీలవుతుంది. సర్వకాల సర్వావస్థలయందు యేది చేసినా, యేది చూసినా, యేది చెప్పినా, యేది అనుభవించినా భగవద్ధ్యానంలోనే వుండాలి. కేవలము నా స్వార్థమునే, నా కష్టములయందు భగవంతుని నిందించుటము, సుఖసమయములందు భగవంతుని వర్ణించుటయే యిది కేవలము స్వార్థముతో కూడిన సంకుచితమైన స్వభావమే. ఇది విశాలమైన భావము కాదు సమయమునకు, ఏకాలమునందు ఎప్పుడు యేరీతిగా జరుగునో అది జరగక తప్పదు. అది జరిగినా కూడను యిది భగవత్ప్రసాదముగానే మనము భావించాలి. అట్టి ప్రేమను మనము పెంచుకున్నప్పుడే నిజమైన ఆధ్యాత్మిక భావము మనలో ఆవిర్భవిస్తుంది. కేవలము లౌకిక సంబంధమైన బాంధవ్యమును మాత్రమే మనము పెంచుకోరాదు. అంతర్ సంబంధమైన ఆత్మతత్వమే దీనికి నిజమైన శాశ్వత సంబంధము. ఎక్కడికి వెళ్ళినా యేది చూచినా భగవంతుని ఆనందమే నా ఆనందము. కేవలము యీదేహము పనిముట్టు, దీనిని నడిపించేది నడిచేది, అనుభవించేది, అనుభవింప చేసేది అంతా తన యొక్క దివ్యత్వమే. ఆ దివ్యత్వాన్ని గుర్తించుకోలేని మానవులు మేము భక్తులము, మేము భక్తులము సర్వసంగ పరిత్యాగులము మేము భగవంతునికి సన్నిహిత సంబంధులము అని భావిస్తుంటారు.

ఒకానొక సమయములో పరమ భక్తులని పిలువబడే వారిని పరీక్షించగోరి లీలామానుష విగ్రహుడైన కృష్ణుడు ఒక చిన్న నాటకమాడుతూ వచ్చాడు. ఒకనాడు ఏనాడు ఎవరు కనీ విని యెరుగని బాధను అనుభవించినట్లుగా నటన చేశాడు. నా తల నొప్పి భరించటానికి వీలుకాలేదని ఒక పెద్ద టవల్ గట్టిగా చుట్టి చాలా బాధపడినట్లుగా అనుభవిస్తూ వచ్చాడు. ముందు జరుగబోయే దానిని గుర్తించే యీవిధముగా వర్తిస్తూ వచ్చాడు. కృష్ణుని రుక్మిణి, సత్యభామ, జాంబవతి అందరూ కూడను చుట్టూ వున్న స్త్రీలంతా చేరారు. స్వామి. నేడు కూడను మేము యీ బాధను చూడలేదు కదా, యీ బాధ యెందుకు వచ్చింది దీనికి

703098807

ఔషధము యేమిటి అని వారు ప్రశ్నిస్తూ వచ్చారు. భరించుకోలేను, షాక్ కొట్టినట్లుగా వుంటున్నది తాళలేను అని అనేకరకాలుగా తాను విలపించినట్లుగా ప్రకటిస్తూ వచ్చాడు. దీనికి నివారణ మార్గమేమిటని వారు ప్రశ్నించారు. ఎవరైనా ఒక పరమ భక్తుని యొక్క పాద ధూళిని తెచ్చి నా శిరస్సుపైన వేసినప్పుడు నా యీ బాధ నివారణ అవుతుందన్నాడు. ఆవేళ కాబ్రాహ్మణుడు …న్నమాయి అన్నట్లుగా నారదుడు ప్రవేశించాడు. సత్యభామ, రుక్మిణి, జాంబవతి కూడ నారదుని పట్టుకున్నారు. నారదా! నారదా! యీ బాధను యేమేనాడు చూడలేదు. కృష్ణుని బాధను నివారించటానికి నీవేమైనా ప్రయత్నించమన్నారు. నారదుడు కూడను కృష్ణుని ప్రశ్నించాడు. కృష్ణుడు జవాబు చెప్పాడు. ఏ పరమ భక్తుని పాదధూళి యైనా నా శిరస్సుపై వేసినప్పుడు యీ బాధ నాకు తగ్గిపోతుందన్నాడు. నారదుడు వెంటనే యింత పరమ భక్తురాలైన సత్యభామ వుంటున్నాది కదా ఆమె పాద ధూళి యివ్వవచ్చును కదా అన్నాడు. సత్యభామ చేతులు నలుపుకుంది. అయ్యో నేను సతిని, కృష్ణుడు నా పతి. సతియొక్క పాద ధూళి పతియొక్క శిరస్సుపైన వేయటము యిది మహా అపరాధము. కదా నరక ప్రాప్తి లభిస్తుంది. నేను యీ నరకమును అనుభవించలేను. నా పాద ధూళి యివ్వనులేంది. రుక్మిణి కూడను యిదే జవాబు చెప్పింది. ఇరువురు చేరి నారదుని పట్టుకున్నారు. నీకంటె మహా భక్తులు లోకములో వుంటున్నారా స్వామి నీ పాద ధూళి యివ్వవచ్చు కదా అన్నారు. నారదుడు అన్నాడు అమ్మా క్షణములో వైకుంఠము చేరి మహావిష్ణువును సందర్శిస్తున్నాను. క్షణములో కైలాసము చేరి ఈశ్వరుని సందర్శిస్తున్నాను. క్షణములో స్వర్గము చేరి సర్వసుఖములు అనుభవిస్తున్నాను. గోవింద నామము చేతనే సర్వత్ర వ్యాపించి సర్వ ఆనందమును అనుభవిస్తున్నాను. నా పాద ధూళి కృష్ణుని శిరస్సుపైన వేయుటవలన నేను నరకములోకి పోతాను. నాకీ ప్రాప్తి అంతా దూరమౌతుంది. నేను యివ్వను అన్నాడు. భగవంతుని తలపైన భక్తుని పాద ధూళి వేయటమా యిది మహాపాపము. ఇంతటి discrimination వున్నాది యీ భక్తులలో పల. తరువాత చెప్పాడు. ఈ కృష్ణుని యొక్క నాటకము మరింత అధికమై పోతున్నది. అయ్యయ్యో నేను భరించుకోలేను అంటున్నాడు. అరుస్తున్నాడు. నారదుడు అడిగాడు, దీనికి తగిన ఔషధము ఎక్కడ వుందో చెబితే పోయి తీసుకొని వస్తానన్నాడు. గోపికల యొక్క పాద ధూళి తీసుకొనిరా తప్పక నాకు నివారణ అవుతుంది అన్నాడు. క్షణములో వెళ్ళాడు గోకులము. బజార్లో పాటకట్టుకుంటూ పోతున్నాడు గోవిందా దామోదరా అని నామాన్ని స్మరిస్తూ పోతుటప్పటికి గోపికలందరు నారదుని కంఠస్వరము విని అందరు వెలుపలకి వచ్చారు. మన గోపాలుడు ఎట్లావున్నారు ఎక్కడనుండి వస్తున్నారు. మీరు మధురనుండి వస్తున్నారా గోపాలుడు బాగున్నాడా అని వారు ప్రశ్నలవర్షం కురిపిస్తూ వచ్చారు. విచారములో నారదుడు చెబుతున్నాడు గోపికలారా కృష్ణుడు చాలా బాధలో వుంటున్నాడు. ఇంతకాలమైనప్పటికి యేనాడు కూడను యింత బాధను అనుభవించటం నేను చూడలేదు. ఈ బాధ నివారణార్థమై ఔషధము కోసమై యిక్కడకు వచ్చానన్నాడు. గోపికలు విన్నారు. ఏమిటి

703098808

కృష్ణునికి శిరోభారమా యింత నొప్పిగా వుంటున్నదా ఈ బాధ నివారణకు మా గోకులమునందు ఔ
షధము వుంటుండదా చెప్పండి. ఎక్కడ వుందో మేము తెచ్చి యిస్తాము అన్నారు. మీ పాద ధూ
ళి కావాలట అన్నాడు నారదుడు. ఒక గోపిక యింటికి బయలు దేరింది. ఒక పెద్ద bed-
sheet తెచ్చింది. ఆ bed sheet పైన గోపికలందరు dance ఆడారు. ఆ పాద ధూళి అం
తా యింత పెద్ద మూట కట్టి తక్షణమే తీసుకొని వెళ్లమని చెప్పారు. నారదా యింక ఆలస్య
ము చేయవద్దు తక్షణమే తీసుకొనిపోయి మా కృష్ణుని యొక్క బాధ నివారణ చేయమని
చెప్పి కోరారు. నారదునికి ఆశ్చర్యము వేసి వేదశాస్త్ర యితిహాస పురాణముల జ్ఞానము లేని మూర్ఖ
ల యొక్క స్వభావము యిట్లనే వుంటుంది. గోపికలు కేవలము మూర్ఖులు. గోపికల యొక్క పాద
ధూళిని కృష్ణుని యొక్క శిరస్సుపైన వేయుటానికి అంగీకరించారు. వీరికి నరక ప్రాప్తి చేకూరుతుం
ది అని గోపికలకు చెప్పాడు. గోపికలారా మీరు తెలివితక్కువపని చేస్తున్నారు. మీరు నరకానికి పో
తారు. యీ విధముగా మీరు ధూళిని అందిస్తున్నారే అని అడిగాడు. గోపికలు చెప్పారు నారదా! న
రకమునకు కాదు యింకే విధమైన లోకమునకు పోయినప్పటికి పరవాలేదు. మా కృష్ణుడు బాగుం
టే అంతే చాలు అన్నారు. నరక ప్రాప్తో, స్వర్గ ప్రాప్తో మా స్వార్థము మాకక్కరలేదు మా కృష్ణుడు బా
గుండాలి. మా కృష్ణుడు క్షేమంగా వుండాలి అని కోరారు గోపికలు. ఎప్పుడు గోపికలు అక్కడ
పాద ధూళి యిచ్చారో అక్కడ కృష్ణుడు ఆనందముగా నవ్వుతూ కూర్చున్నాడు. నారదుడు అక్క
డకు పోయి మూట విప్పేటప్పటికి కృష్ణుడు నవ్వుతున్నాడు. మందు వేయక మునుపే నివారణ
ఐపోయిందే నీకు. ఏనాడు గోపికల యొక్క పాదధూళి యిచ్చారో ఆనిముషమందే నా బాధ
పోతున్నది అన్నాడు. అనగా స్వార్థమును త్యాగము చేసి, తాను ఫలితమును విస్మరించి, భ
గవంతుని ఆనందమునే వాంఛించే గోపికలు పరమ భక్తులన్నారు. ఇది యిస్తే నాకేమి కష్ట
మవుతది యిస్తే నాకేమి నష్టమో అనే స్వార్థము లేదు. నేను సర్వజీవుల యందు వున్నాను. ఆ పాద
ము నాదే ఆ ధూళి నాదే. అంతా నాదే

నను కనుకొన గలరా
ఎనుబది నాలుగు లక్షల జీవులనా
అనయము నను బొడ చూయ కుండునటు
అణువు అఖండ రూపుడై వెలయునటు ॥నను॥
ఘనమగు దొంగల లో గజ దొంగను.

దృష్టిలో వాడు దొంగ అనుకుంటావు. నా దృష్టిలో వాడు నేనే. ఇలాంటి ఏకత్వమును ప్ర
పంచమునకు ఏకత్వముగా చాటే నిమిత్తమై వచ్చినవి యీ అవతారములు.

కనుక దైవత్వము కేవలము ఒక ప్రత్యేకమైనదిగా, ఒక ప్రత్యేక
మైన రూపములో వుంటున్నాదని భావించరాదు. ఐక్యత కావాలి. ఈనాడు జగత్తులో వుండే
సమస్యలు యే విధముగా కూడను నివారణ చేయటానికి వీలుకాదు. unity ఏకమత్య
ము అత్యవసరము. ఏకమత్యమే జీవితము యొక్క సూత్రము. ఈ సూత్రము నందే దైవ

703098809

[illegible] యొక్క ఆనందము కలిగి వుంటుండాది. ఆ unity కలిగినప్పుడే ప్రతిమానవునియందు దను purity నిర్మలత్వము యేర్పడుతుంది. ఈ purityనే divinityగా మారిపోతుంది. కనుకనే ఐకమత్యము చాలా అవసరము. ఏకత్వము చాలా అవసరము. ఈ ఏకత్వాన్ని అభివృద్ధి చేసే నిమిత్తమై ప్రేమ తత్వము చాలా అవసరము. ప్రేమ చేత యేమైనా కూడను మనము సాధించవచ్చు. ప్రేమయే దైవము. దైవమే ప్రేమ. ప్రేమచేతనే మనము సర్వస్వాన్ని సాధించటానికి ప్రయత్నించాలి. ఒక చిన్న ఉదాహరణము. మీరు నవ్వవచ్చు లేక పోవచ్చు. ఈ పదకొండు దినములు కూడను కాలు కదిలిస్తే ఒక పెద్ద sound వరెక బగులుతుంది. పొద్దున్న లేయుటకు వచ్చాను అటూ యిటూ తిరిగాను భక్తులను చూచేటప్పటికి ఆ ఆనందములో వారి ప్రేమ యీ ప్రేమగా యీ సేవా వారి ప్రేమగా నాదేహాన్ని మరచి పోయాను. భగవత్ తత్వము యీరీతిగా వస్తుంది. ప్రేమను అనుభవించాలి, ప్రేమను అందించాలి. ప్రేమరహితమైన దేహములో యేమాత్రము ఆనందాన్ని మనము అనుభవించలేము. గోపికలు కూడను చెప్పారు.

ప్రేమ రహిత మరు భూములలో
ప్రేమాంకురములు పెంపొంద
ప్రేమావేశముతో
ప్రేమ సుధావర్షము వర్షింపగ
ప్రేమనదులు ప్రవహింపగ
మురళిగానము చేయగదే. మురళిగానము చేయగదే.

కృష్ణా ఒక్కసారి మురళి వాయించు. ఏ విధముగా అంటే. ప్రేమరహిత మరుభూములలో- ప్రేమ రహితమైన యీ చవిటి భూములలో మా హృదయాల లోపం ప్రేమాంకురములు పెంపొంద. యీ ప్రేమ అంకురములను seeds ను దీంట్లో నాటు. ఈ ప్రేమ అనే మొక్కలను దీంట్లో నాటు. ఏ విధముగా నాటుతావు కృష్ణా ప్రేమావేశముతో- ప్రేమసుధావర్షము వర్షింపగ, ప్రేమ నదులు ప్రవహింపగ, మురళిగానము చేయగదే. వర్షము ప్రేమనే. భూమి ప్రేమనే, మొక్కలు ప్రేమనే. నాటుటము ప్రేమనే; ప్రవహించటము ప్రేమనే. అంతా ప్రేమ మయముగా వుండినప్పుడే మేము ప్రేమ తత్వములో విశిష్టత్వము మేము పొందుతాము. అనగా మనము యేమి చేసినా కూడను సర్వము ప్రేమ మయముగా వుంటుండాలి. ఒక పాత్రలో మనం పాయసము పోసి పెడితే చిన్న రంధ్రములు కొట్టినా అన్ని రంధ్రముల లోంచి పాయసమే వస్తుంది గాని పాయిజన్ రాదు కదా. కనుక మన హృదయాన్ని ప్రేమ మయముగా మార్చుకుంటే చేసేపనులు ప్రేమనే. చూచే చూపులు ప్రేమనే, వినే విషయములు ప్రేమనే, చేసే పనులు ప్రేమనే. అంతా ప్రేమ మయమైనదిగా వుంటుంది. ఏదో బాహ్యమైన వస్తువులు మనము మార్చటానికి ప్రయత్నిస్తున్నాము కాని అన్నింటికి ఆధారమై ఆధేయమై వున్న ఆభావమును మనము మార్చుకోటానికి ప్రయత్నించటం లేదు. అన్నింటికి మూలము కీలకమైనది యేదో దానిని మనము పట్టటానికి ప్రయత్నించాలి. ఒక రాజు తన రాజ్యములో యే ప్రదేశమునకు వెళ్ళినా ముండ్లు లేకుండా

చేయాలని అనేకమంది కూలీలను పెట్టి ముండ్లు అంతా ఏరిపించుతూ వచ్చాడుట. ఒక తెలివి తేటలు కల్గిన మంత్రి చెప్పాడుట రాజా యీవిధమైన దానికి ధనము వ్యర్థము చేయుట యెందుకు ప్రజలను కష్టపెట్టుట యెందుకు. నీవు ఏ ప్రదేశమునకు వెళ్ళినా కాళ్ళకు చెప్పులు వేసుకుంటే యేమి ముళ్ళు వుంటాయి నీకేమి? ఎంత ముళ్ళు వుండినా నడవవచ్చు. కనుక నీ కాళ్ళకు నీవు చెప్పులు ధరించటానికి ప్రయత్నించు గాని ప్రపంచమంతా ముండ్లు లేకుండా వుండటానికి ప్రయత్నించటము యిది పెఱ్ఱితనము అన్నాడుట. ఒక రాజు కన్నులకు జబ్బు చేసింది. ఒక వైద్యుడు వచ్చి చెప్పాడుట. ఈ జబ్బు నివారణ కావాలంటే ఎక్కడ చూచినా గాని ఒకే green colour వుంటే యీ కన్నుల జబ్బు పోతుంది అని అన్నాడుట. Painters కి అంతా మంచి demand వచ్చేసింది. రాజుగారు అందరిని పెయింటువేసేంతా చెట్లకు పుట్టలకు, గోడలకు green colour ని వేయమన్నారుట. ఒక మహనీయుడు రాజు వద్దకు చేరి పిచ్చిరాజా యీ విధముగా రంగులు వేసుకుంటూ కూర్చుంటే యేమి ప్రయోజనము. నీ కన్నులకు green glasses వేసుకో. అంతా green గానే కనబడుతుంది అన్నాడుట. అదే విధముగనే మన హృదయాన్ని ప్రేమమయంగా మార్చుకుంటే యింక యితర వ్యక్తులను మనము యే విధముగా దూషించ నక్కరలేదు. భూషించ నక్కరలేదు. తిరస్కరించ నక్కరలేదు. కనుక హృదయాన్ని కేవలము విషయాలతో నింపుకునే బదులు ప్రేమతో నింపుకోటానికి ప్రయత్నించండి. కేవలము పవిత్రమైన భావాలు పెంచుకోండి. ఏది చేసినప్పటికీ స్వార్థరహితమైన పనిగా మనము చేయాలి. కృష్ణుడు చేసిన పని అదే. అనేక రాజులను జయించాడు రాజ్యములలో ప్రవేశించాడు. ఈ కృత్రిమములను నివారణ చేశాడు. అపమార్గములో పోతు వారిని అణగద్రొక్కాడు. అధికారియైన వారికి అధికారము నందించాడు. ఎంత చేసినప్పటికీ తాను మాత్రము కిరీటము లేని రాజుగానే వున్నాడు. కంసుని వధించిన తరువాత కృష్ణుని వచ్చి ప్రార్థించినారు. స్వామి యీ మధురాపురిని తమరే పాలించవచ్చుకదా అన్నారు. పిచ్చివాడా నేను King అయితే నేను ఒక్కడే అవుతాను, నేను King makerగా వుండాలి. కనుక రాజులను తయారు చేసే వారుగా వుండాలి. నాకు రాజ్యము అక్కరలేదు. హృదయ సామ్రాజ్యమును నేను పరిపాలిస్తున్నాను. భగవంతుని విశాలమైన భావములు యిట్టివిగా వుంటుంటాయి. ఈనాడు మన డ్రామాల్లో, సినిమాల్లో చూచి కృష్ణుడు చేసిన పనులు యిట్టివి అని మనము దానిని ఆధారముగా చేసుకుంటున్నాము. ఒకరు కల్పించిన కథలవి. కానీ కృష్ణునితో ఆవిధమైనవి లేవు.

దైవము ఒక్కడే ఏ పేర్లు అయినా, ఏ దేశము అయినప్పటికి, ఏ కాలమైనప్పటికి దైవత్వము ఒక్కటే అనే సత్యాన్ని గుర్తించాలి. ఈ భేద భావములను మనము దూరము చేసుకోవాలి. అందరియందు దైవత్వము వున్నదనే సమత్వము మనము వహించాలి. ముఖ్యముగా ప్రకృతి యొక్క ప్రభావమును మనము గుర్తించటానికి ప్రయత్నించాలి. ప్రకృతి వేరు పరమాత్మ వేరు కాదు. ఈ ప్రకృతికే ధర అని పేరు. ధర అనేటప్పుడు అదే రాధగా మారిపోయింది. రాధ కృష్ణుడు అనగానేమి? ధర, పరమాత్మ, ప్రకృతి పరమాత్మ స్వరూపమే రాధకృష్ణ అని. కనుక యీ

ప్రకృతి లోపల మనము చేయవలసిన కర్తవ్యమును చక్కగా నిర్వర్తించటానికి ప్రయత్నం చేయండి. ఇదే నిజమైన ఆరాధన. కర్తవ్యమును విస్మరించి జీవులను బాధించి దేవుని పూజిస్తే వచ్చే ఫలితమేముంది. కనుక జీవులను బాధించకుండా చూచుకోండి. చెప్పిన మాటలంతా విస్మరించటము, ధ్యాన పూజలు చేయటము దీని వలన యే మాత్రము ప్రయోజనము లేదు. ఏది చేసినా దైవకార్యము గానే భావించి చేయ తప్పులేదు. కేవలము పూజ చేస్తేనే భక్తి కాదు. దేవాలయమునకు పోయినంత మాత్రమున భక్తి కాదు. మన దేహమే ఒక దేవాలయము. Body is Temple of GOD. కాని our temple యెలాంటిదంటే ఒక permanent temple కాదు. Moving Temple. ఈ దేహము ఎక్కడకు పోతుందో, ఆ దేవాలయము ఎక్కడ వుందో అక్కడంతా దేవుడున్నాడు. ఈ సత్యాన్ని మనము గుర్తించటానికి ప్రయత్నించాలి. దేహానికి ఎన్నో రకములైన బాధలు సంభవిస్తూ వుంటాయి.

పాంచ భౌతికము దుర్బలమైన కాయంబు
ఎప్పుడు కూలక తప్పదెందు
శతవర్షములదాక మితము చెప్పిరిగాని
నమ్మరాదా మాట నెమ్మనంబున
బాల్యమందో మంచి ప్రాయమందో కాక
ముదిమియందో లేక ముసలియందో
ఊరనో అడవినో ఉదక మధ్యంబునో
ఎక్కడో విడిచేది ఎరుకలేదు.

కనుక దేహము ఎప్పుడూ మార్పు చెందేటువంటిదే. ఇవన్నీ ఆహార విహారాదులతో కొన్ని వస్తుంటాయి, పోతుంటాయి. అలక్ష్యముతో దీనికి కొన్ని సంభవిస్తూ వుంటాయి. కనుక మనము ఈ దేహమును లక్ష్యపెట్టకుండా మనస్సు మరల్చటానికి ప్రయత్నించాలి. అదే పెద్ద ప్రబోధ. బాధ కలిగినప్పుడు అబ్బా బాధో బాధనే అనుకుంటే ఆ బాధ మరింత అధికమవుతుంది. ఆ బాధ సమయమునందు యింకొక పనిపైన నీ మనస్సు మరల్చాలి. అదే నరసింహన్ వచ్చి చెప్పాడు.

దినము స్వామి కూర్చోటం సోఫాపైన, భోజనం చేయటం అక్కడే పడుకోటం అక్కడే. కదలటమే లేదు. దీనికి rest ఎలా వుంటుంది. Rest కావాలని doctors కూడ వచ్చి చెప్పారు. Rest అంటే యేమిటి? పరుపు వేసుకొని, మంచిగా bed వేసుకొని, యింకో pillow వేసుకొని చక్కగా సుఖముగా పండుకోటమా rest. అది కాదు rest. Change of work. పని మార్చటమే rest. అది నా పని. కొంతసేపు టపాలు చూస్తూ వుంటాను మరికొంతసేపు యింకోటి చూస్తాను. మరి నా పని నేను చేసుకుంటాను. బట్టలుతో చక్కగా మడతలు వేసుకొని పెట్టుకుంటాను. ఏదో ఒక పని చేస్తూ వుండాలి. ఇది కాయము. కర్మ నిమిత్తమై వచ్చినది. కనుక కాయమునకు కర్మనాచరించటమే ప్రధానమైన ధర్మము దీంతో యేదో ఒక పని చేస్తూ వుండాలి. కర్మలు ఎందుకోసం చేయాలి. కాలమును సార్థకము

చేయటంకోసం. కాయము రావటము కర్మకోసము. కర్మ చేయటం కారణం కోసం. కర్మ, కారణ కర్తవ్యమైతే మానవుని ప్రధాన కర్మలు. ఏపని లేకపోతే భక్తులు వాళ్లు అక్కడ కూర్చున్నారు, వీళ్లు ఇక్కడ కూర్చున్నారు, వాళ్లు బాధ పడుతున్నారు అని యీ విధముగా వీళ్లను తలచుకుంటూ కూర్చుంటాను. అప్పుడు యీ బాధ నాకు తెలియదు. కనుక యీ మనస్సును మరల్చటానికి చేసే సాధనే సాధన అన్నారు. మనస్సును మార్చుకోటంలోనే మనకు సర్వవిధములైన ఆనందము లభిస్తుంది. దీనినే మన యేవ మనుష్యానాం కారణం బంధమోక్షయోః అన్నారు. ఈ మనసే విష్ణు స్వరూపము. మనో మూల మిదం జగత్. జగత్తంతా మనస్సులోనే నిండి వుంటున్నది. నీవు ఎన్నోసార్లో హిమాలయములకు వెళ్లి వచ్చావు. బదరీనాథ్, అమర్‌నాథ్, కేదార్‌నాథ్ అంతా పోయి వచ్చేవు. కాని హిమాలయము యెంత పెద్ద స్వరూపము. కానీ నీవు యింటికి వచ్చిన తరువాత ఒక్కసారి కండ్లు మూసుకొని హిమాలయాన్ని చూడటానికి ప్రయత్నించు. ఆ హిమాలయము నీలో చేరి పోతుంది. ఈ హృదయం చూస్తేమా చాలా చిన్నది. ఇంత పెద్ద హిమాలయము ఈ హృదయంలో యే విధముగా ఆవరించింది. కాబట్టి హృదయము చిన్నది కాదు. ప్రపంచమంతా హృదయముగా మారి పోయింది. కనుక మనస్సంటే యేదో చిన్నదిగా మీరు భావించకండి. ఈ విష్ణు స్వరూపమైనదే మనస్సు.

విష్ణువు అనగా సర్వవ్యాపకమైనది. కనుక అలాంటి విష్ణుస్వరూపమైన మనస్సును మనం చిన్నదిగా భావించుకొని, దీనిని నిగ్రహించే దెట్లా. ఇది అక్కడికి పోతుంది ఇక్కడికి పోతుంది అని స్వల్పముగా మనము భావించటం చేతనే యీ అవస్థలకు గురౌతున్నాము. మనసులో నేను వున్నాను కాని నాలో మనసు లేదు అనే సత్యాన్ని గుర్తించాలి. మనసంతా కూడను ప్రపంచములో ఇమిడి వుంటుంది. ప్రపంచమంతా ఒక మనసులోనే వుంటుంది. కనుకనే ప్రత్యేకమైన భావముగా మీరు తీసుకోకూడదు. స్వార్థము వున్నప్పుడు మనసు చిన్నదిగా మారిపోతుంది. స్వార్థము వచ్చేటప్పటికి యిలాంటి దివ్యత్వము కూడను అల్పత్వముగా మారిపోతుంది. ఏదో మనం ఆశించటానికి పోతున్నాము. యాచించటానికి పోతున్నాము. నీవు యాచకుడు కాదు. You are Master. నీవు యజమానిగా తయారు కావాలి. నేను దేవుని వాడను అనుకోవాలి. దేవుడు నావాడు అనుకో కూడదు. ఇవి యే కృష్ణావతారములో జరిగిన రెండు ప్రధాన సూత్రములు. యాదవులందరు కూడను అహంకారము చేత మా కృష్ణుని వలననే పాండవులు జయించారు. మా కృష్ణుడు, మా బావ మరిది, మా తమ్ముడు, మా సోదరుడు అని అనేక రకాలుగా మావాడు మావాడు అని వారంతా కృష్ణుని తన వాడుగా భావిస్తూ పోయారు యాదవులు. కనుక అహంకారము మొదలైంది. ఈ అహంకారము వుండినంత వరకును ఆత్మతత్వము ...మాత్రము అర్థం కాదు. కనుక యాదవులందరు హతమై పోయారు. గోపికలు అలాకాదు కృష్ణా మేము మీ వారము. మేము మీ వారము అని కృష్ణునికి అంకితమై పోయారు. మేము మీ వారము అనుకోటం చేత కృష్ణుడు నిరంతరము వారి వెంటే వుంటున్నాడు. కనుక మేము మీవారము కాని మీరు మావారు కాదు. మీరు మావారు అనుకున్నప్పుడు మీరు వేరు, మేము వేరు.

703098813

అయిపోతాము. ప్రేమను నీవారమనుకుంటే నేను నీలో ఐక్యమైపోతాను. నీవే అయిపోతాను. కానీ నేను కాదు. కనుకనే I, I అనేది వున్నప్పుడు YOU, YOU అనేది ఒకటి వస్తుంది. I+YOU అయినప్పుడు WE అయిపోతుంది. ఇద్దరూ చేరినట్లుగానే వుంటుంది. కాదు WE+WE=WE అయిపోతుంది. కనుక నేను నీవాడు అనుకున్నప్పుడు తాను తానుగానే మారిపోతాడు.

కనుక ద్వైతము లోపల అద్వైతత్త్వాన్ని విశాలమైన మనసుగా మార్చుకోవాలి. ఈనాడు చేసే సర్వసాధనలయందు కూడను మనము ఒక మనసును అరికట్టుకోటం కోసం చేసే సాధనలే. మనసులో చిన్న సూక్ష్మమైన గుణములంతా వుంటున్నాయి. నేను ఈ మాటలపైన మనసు వుండినంత వరకు కూడను యేమీ నాకు తోచదు. దేహముపైన ఏ చోటు పారాడుతున్నాయో, ఎక్కడైనా నవ అవుతుందా తెలీదు. అట్లు కాకుండా యేదో, ఇక్కడే దూరదగా వుండేనుకుంటే దూరద యేర్పడుతుంది. నీ మనస్సు దానిపైన పోవటం చేతనే అక్కడ దూరద వస్తోంది. లేకపోతే దూరద లేదక్కడ. కష్టములుగాని, నష్టములుగాని, దుఃఖములుగాని, బాధలుగాని అన్నీ మన మనసుద్వారానే పుడుతున్నాయి. ఈ మనసు యెక్కడనుండి వస్తోంది? మనస్సు ఎవరు అని చూస్తే యివి తలంపులుగానే వస్తున్నాయి. ఈ తలంపులెక్కడినుండి పుట్టాయి? మనము అనుకుంటాం. నాకు దుఃఖము వద్దు. ఆనందము కావాలి అనుకుంటాం. ఆనందము, దుఃఖము రెండూ ప్రత్యేకముగా లేవు. ఒకటి అంత్యమే మరొకటి ప్రారంభమవుతుంది.

కష్టసుఖములు రెండును కలసియుండు
వాని విడదీయ నెవరికి వశము కాదు
సుఖము ప్రత్యేకముగ నెందు చూడలేము
కష్టము ఫలించెనేని సుఖంబటంద్రు.

కనుక మనము కష్టాన్ని కాని, సుఖమును గాని రెండింటిని చింతించకుండా, రెండింటికి అతీతమైన దానిని మనము చింతించాలి.

ప్రేమస్వరూపులారా! ముఖ్యముగా మనము ఆకారములపైన శ్రద్ధ వహించకూడదు. గట్టిగా వుండిన పువ్వు విచ్చినప్పుడే సుగంధము మనకు ఆనందమును యిస్తుంది. పుష్పము పుష్టిగా వుండాలి. పుష్టిగా వున్నప్పుడు విచ్చినప్పుడే అందము ఆనందము లభిస్తుంది. పుష్పము పుష్టిగా లేకపోతే ఆ పుష్పము అందముగా వుండదు. దాని పరిమళము కూడను అంత ఘాటుగా వుండదు. కనుక పుష్పము పుష్టిగా వుండాలంటే మన గుణము మంచివిగా వుండాలి. గుణములు మంచిగా వున్నప్పుడే ప్రపంచమంతా మనలనాకర్షిస్తుంది. దేహముపైనే మనము లక్ష్యాన్ని పెట్టుకుంటే యిది తాత్కాలికమైన ఆనందాన్ని యిస్తుంది. కృష్ణుని గుణములను ఆకర్షించి ఆనందించి అనుభవించినది రాధ. కృష్ణుని రూపాన్ని చూచి ఆనందించినది రాధ యొక్క చెల్లెలు చంద్రకళ. రూపాన్ని ఆధారము చేసుకుంది చంద్ర. గుణమును ఆధారముగా తీసుకుంది రాధ. కనుకనే గుణములు ఆధారముగా

703098814

తీసుకున్నది కనుకనే జీవిత ఆనందము అనుభవించింది. ఆ గుణములనే చింతిస్తూ వచ్చింది అందు వల్లనే దీనికి రాధ అని ధరకు పేరు వచ్చింది. ఆ రాధ నిరంతరము కృష్ణారాధనే అనేక మందికి తెలుసును RADA. R నుండి ప్రారంభమైన రాధ అయింది. A నుండి ప్రారంభమైనప్పుడు ఆధార్ అయింది. D నుండి ప్రారంభమైనప్పుడు ధార్ అయిపోయింది. A నుండి ప్రారంభమైనప్పుడు ఆరాధ్ అయిపోయింది. అనగా రాధకు ఆధారము ధార ఆరాధనే రాధ అన్నారు. నిరంతరము ఆరాధనే రాధఅని. ఎవరు దీన్ని చేస్తే వారంతా రాధనే. ఇలాంటి దివ్య తత్వాన్ని భాగవతములో యనేక విధములుగా గోపికలకు, గోపాలురకు బోధించి తన యొక్క ప్రేమతత్వము లోపల ఒక దివ్యత్వాన్ని అనుభవింపచేశాడు. తన లీలలన్నీ అనంతమైనవి. అగమ్యమైనవి. వర్ణించుటకు సాధ్యము కానివి. కానీ తుచ్ఛమైన భావము చేత గోపికలయొక్క తత్వము, కృష్ణుని యొక్క చేష్టలు యివన్నీ కూడను కొన్ని విరుద్ధమైన భావములలో దానిని అనుభవింపచేస్తూ జగత్తునకు ఒక అపప్రచారము చేసుకుంటూ పోయారు. కట్టకడపటికి తేలిన అంతరార్థము యేమిటి. హృదయమే బృందావనము. మన భావములే గోపికలు. ఆత్మనే కృష్ణుడు. ఆనందమే లీలలు. ఇదే నిజమైన హృదయ బృందావనము. ప్రతి మానవుని యొక్క హృదయము బృందావనముగా మార్చుకొని ఆ ఆత్మస్వరూపునే కృష్ణునిగా తీసుకోవాలి. నీవు చేసే ప్రతి పని కూడను ఆ గోపికా లీలలుగానే భావించాలి.

మానవుడు యీనాడు గోకులాష్టమి అనుకుంటే కేవలము పుట్టినదినమునే మనము ప్రధానముగా తీసుకొని దానికిగాను పాయసము పరమాన్నము తినేటి దినం గోకులాష్టమి గడపుతున్నామంటే అది కాదు. దీని పేరే పరమాన్నము అన్నారు. పరమాన్నమంటే యేమిటి? చక్కెర వేసి బియ్యము వేసి, సగ్గుబియ్యం వేసి పరమాన్నము చేయుటం కాదు. పరమునకు సంబంధించిన అన్నము పరమాన్నము అన్నారు. పరమాన్నము తియ్యగా వుంటుంది. పరము యింత యిదిగా వుంటుందంటే తియ్యగా వుండాలి. మధురమైన ప్రేమగా వుండాలి. ఆ పరమాన్నమే కృష్ణనామము. భగవన్నామమే నిజమైన మాధుర్యము

వచనం మధురం నేత్రం మధురం
గాత్రం మధురం సర్వంమధురం
మధురాధి పతే మధురం మధురం.

కనుక మనము దైవత్వమును విస్మరించకుండా త్యాగమును కొంతవరకు సంపాదించుకొని ప్రేమ భావమును పెంచుకొని సర్వులు భగవంతుని యొక్క అంశములే అనే సత్యాన్ని గుర్తించటకు అత్యవసరము. ప్రేమను నేర్పే నిమిత్తమై పరమాత్ముడు వచ్చినాడనే సత్యమును మనము విశ్వసించాలి. మనప్రేమ చాలా సంకుచితముగా వుంటున్నది. స్వార్థమైనవిగా వుంటున్నాయి. ఇది కాదు నిజమైన ప్రేమ. అందరి యందు వుండిన ప్రేమ తత్వాన్ని అర్థము చేసుకొనే ప్రేమను మనము పెంచుకోవాలి. ఏ మతమైనా కూడను మతము మతమని విశ్వసిస్తున్నాడేగాని నిజ

103098815

[illegible]గా ఆమృతము యొక్క ఆశయాన్ని ఎవరైనా అనుభవిస్తున్నారా. ఈనాడు వాచా వేదాంతము [illegible]మై పోతున్నది గాని ఆచరణా వేదాంతము శూన్యమై పోతున్నది. ఎక్కడ చూచినా గాని వాచా వేదాంతమే అధికంగా పెరిగి పోయింది. కాని మనకు ఆచరణ వేదాంతము కావాలి. నీవు నూరు చెప్పే దానికంటె ఒక్కటి చేసి చూపిస్తే చాలు. కనుక మనము ప్రేమ తత్వాన్ని పెంచుకోవాలి. భగవన్నామములో వున్న మాధుర్యమును అనుభవించండి.